www.prajasakti.com

ప్రజాశక్తి

బుధవారం 9 నవంబర్ 2022

5

తూర్పుగోదావరి



ఉపాధ్యాయులకు వేతనాలు చెల్లించాలి

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం

ఉపాధ్యాయులకు వెంటనే వేతనాలు చెల్లించాలని యుటిఎఫ్ జిల్లా శాఖ డిమాండ్ చేసింది. నగరంలోని యుటిఎఫ్ జిల్లా కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన యూనియన్ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ.షరీఫ్ మాట్లాడారు. ఎనిమిదో తేదీ వచ్చినా నేటికీ వేతనాలు చెల్లించకపోవడం దారుణమన్నారు. సకాలంలో వేతనాలు ఇవ్వకపోవడంతో ఇఎంఐలు బకాయి పడుతున్నాయని. ఫలితంగా ప్రతినెల అదనంగా రూ.వేయి అపరాధ రుసుముతో బకాయిలు చెల్లించాల్సిన పరిస్థితి వస్తోందన్నారు. రాజమహేంద్రవరం రూరల్, జిల్లాలోని కొన్ని మండలాల్లో ఈ పరిస్థితి నెలకొందన్నారు. వెంటనే జీతాలు చెల్లించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

కలవర పెడుతున్న డెంగీ

- అక్టోబరులో 55 కేసులు నమోదు
- అనధికారికంగా ఎన్నో
- ఆందోళనలో జ్వరపీడితులు



ప్రజాశక్తి - రాజమహేంద్రవరం ప్రతినిధి

డెంగీ జిల్లాను కలవరపెడుతోంది. అధికారుల గణాంకాల ప్రకారం అక్టోబరులో 55 డెంగీ పాజిటివ్ కేసులు నమోదయ్యాయి. క్షేత్రస్థాయిలో ఈ సంఖ్యకు నాలుగు రెట్లు అధికంగా డెంగీ జ్వర పీడితులు ఉన్నట్లు సమాచారం. రాజానగరంలో ఒక చిన్నారి జ్వరం కారణంగా మరణించిన విషయం విదితమే. చిన్నారికి డెంగీ లక్షణాలు ఉన్నట్లు కుటుంబ సభ్యులు చెబుతున్నారు. వైద్య ఆరోగ్య శాఖ లెక్కల ప్రకారం ఈ ఏడాది జనవరి నుంచి అక్టోబరు 31 వరకు 169 డెంగీ పాజిటివ్ కేసులు నమోదవ్వగా, ఈ సంఖ్యకు నాలుగు రెట్లు అధికంగా ఉంటాయని ఆర్ఎంపిలు, పిఎంపిలు చెబుతున్నారు. జులై నుంచి నవంబరు వరకు డెంగీ వ్యాప్తికి అనుకూల వాతావరణమని, అప్రమత్తంగా ఉండాలని వైద్యనిపుణులు హెచ్చరిస్తున్నారు. గత ఏడాది డెంగీ కేసులు తక్కువగా నమోదైనట్లు అధికారులు చెబుతున్నారు. కాని ఈ ఏడాది సీజన్ ఆరంభం నుంచే కేసులు సంఖ్య క్రమక్రమంగా పెరిగింది. జిల్లాలో అడపాదడపా కురుస్తున్న వర్షాలు, పారిశుధ్య నిర్వహణ లోపమే ప్రధాన కారణంగా తెలుస్తోంది. ఇప్పటికే జ్వరాల బారిన పడ్డ బాధితులు ఆసుపత్రులకు పరుగులు తీస్తున్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో వైద్యం అందుబాటులో లేదని జ్వర పీడితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జ్వరపీడితులకు డెంగీ కిట్‌లతో పరీక్షలు నిర్వహించి అనంతరం రాజమహేంద్రవరంలోని జిల్లా ఆసుపత్రిలో ఎలీషా టెస్టులు నిర్వహిస్తున్నట్లు ఉన్నతాధికారులు చెబుతున్నారు.

జిల్లా కేంద్ర ఆసుపత్రికి పరుగులు

జిల్లా కేంద్రమైన రాజమహేంద్రవరంలోని జిల్లా ఆసుపత్రికి రోగులు క్యూ కడుతున్నారు. నగరంలోనే అత్యధికంగా డెంగీ కేసులు ఎక్కువగా నమోదైనట్లు గణాంకాలు చెబుతున్నాయి. నల్లచర్ల, దేవరపల్లి, కొవ్వూరు, నిడదవోలు, చాగల్లు, సీతానగరం, కడియం తదితర మండలాల్లో డెంగీ కేసులు నమోదవుతున్నాయి. సాధారణ జ్వరంగా భావించి చికిత్స పొందుతున్న వ్యాధిగ్రస్తులు నిర్ధారణ పరీక్షల్లో డెంగీగా తేలడంతో ప్రైవేటు ఆసుపత్రులకు క్యూ కడుతున్నారు. జిల్లాలో రెండువందలకు పైగా డెంగీ కేసులు నమోదవుతున్నా పదుల సంఖ్యలో మాత్రమే కేసులు ఉన్నాయని వైద్యాధికారులు చెబుతున్నారు.

కారణాలని మార్గదర్శకాలు..

డెంగీ నిర్ధారణలో ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్ఓ) కొన్ని మార్గదర్శకాలను సూచించింది. ర్యాపిడ్ పరీక్ష ద్వారా డెంగీ నిర్ధారణ అయితే వైద్య చికిత్సలు అందించాలి. వైద్య ఆరోగ్య శాఖ మాత్రం ర్యాపిడ్ పరీక్షలో గుర్తించిన డెంగ్యూను పరిగణలోకి తీసుకోవడం లేదని తెల్సి చెబుతుంది. ఎలీషా పరీక్ష తప్పనిసరి అంటోంది. అందులోను ప్రైవేట్ ఆసుపత్రుల్లో చేసే పరీక్షలను పరిగణలోకి తీసుకోకుండా కేవలం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో జరిగే ఎలీషా పరీక్షలను మాత్రమే పరిగణలోకి తీసుకుంటోంది. ఈ ఎలీషా పరీక్షలు చేసేందుకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ఎలాంటి ఏర్పాట్లు లేవు.

అవగాహన అవసరం

వైద్య ఆరోగ్య శాఖ రూ.కోట్లలో ఖర్చు చేస్తున్నా వ్యాధులపై మాత్రం అవగాహన కల్పించడంలో విఫలమవుతోంది. ముందస్తు హెచ్చరికలు చేయాల్సిన వైద్య శాఖ ఆ దిశగా చర్యలు తీసుకోవడం లేదనే విమర్శలు ఉన్నాయి. ప్రత్యేకించి ఈ సీజన్‌లో డెంగ్యూ వ్యాధి కారకమైన టైగర్ దోమల సంఖ్య విపరీతంగా పెరిగే అవకాశం ఉంది. దీనిపై ప్రజలను అప్రమత్తం చేయాల్సి ఉంది. ఈ నేపథ్యంలో నిర్వహించిన డెంగీ మాసోత్సవాలు మొక్కుబడిగా నిర్వహించి చేతులుదులిపేసుకున్నారనే విమర్శలు ఉన్నాయి. గ్రామస్థాయిలో ఇవి తూతూమంత్రంగానే జరిగాయి. ప్రత్యేకించి వైద్య ఆరోగ్య శాఖ మలేరియా విభాగం చేపట్టే ఇలాంటి ప్రచారంలో రాజమహేంద్రవరం కార్పొరేషనతోపాటు ఇతర మున్సిపాలిటీలు భాగస్వామ్యం కావాల్సి ఉన్నా ఆ దిశగా మున్సిపల్ అధికారులు సహకరించడం లేదన్న విమర్శలు ఉన్నాయి.

అన్ని పిహెచ్‌సిలలో డెంగీ కిట్లు

జిల్లావ్యాప్తంగా ప్రతి పిహెచ్‌సిలో డెంగీ కిట్లు అందుబాటులో ఉంచాము. డెంగ్యూ నివారణకు ప్రత్యేకంగా ప్రచార జాతాలు నిర్వహించి సీజన్ ప్రారంభంలో ప్రజలకు అవగాహన కల్పించాము. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అవగాహన కల్పించాము. గ్రామాల్లో ప్రచారం చేస్తూ పంచాయతీ కార్యదర్శులను అప్రమత్తం చేస్తున్నాం. డెంగీ ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని మున్సిపల్ అధికారులకు సూచనలు చేశాం. అందరూ సహకరిస్తేనే డెంగ్యూ వ్యాధిని కలిగించే దోమలను నివారించవచ్చు.

- డి.వీర్రాజు, జిల్లా మలేరియా అధికారి, తూర్పుగోదావరి జిల్లా

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

ప్రజాశక్తి-నల్లజర్ల



ఆర్‌బికెను ప్రారంభిస్తున్న ఎంఎల్ఎ, కలెక్టర్

అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలను అమలు కోసం ప్రభుత్వ యంత్రాంగం చిత్తశుద్ధితో పని చేస్తుందని కలెక్టర్ డాక్టర్ కె.మాధవీలత అన్నారు మంగళవారం నల్లజర్ల మండలం చీపురుపల్లి, ఇసుకపేటలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎంఎల్ఎ తలారి వెంకట్రావుతో కలిసి కలెక్టర్ పాల్గొన్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ, ఇసుకపేటలో డ్రెయినేజీ, శ్మశాన వాటిక సమస్యలను ప్రజలు తెలిపారన్నారు. ఎంఎల్ఎ వెంకట్రావు కూడా తన దృష్టికి తీసుకొచ్చారని తెలిపారు. ప్రతి సచివాలయం పరిధిలో రూ.20 లక్షల చొప్పున నిధులు కేటాయించామని, ఇందుకు సంబంధించి ఆయా సచివాలయాల్లో చేపట్టాల్సిన పనులకు ప్రతిపాదనలు పంపాలని కోరామన్నారు. వెంటనే మంజూరు చేసి ఆయా పనులు పూర్తి చేస్తామని కలెక్టర్ తెలిపారు. అనంతరం రైతు భరోసా కేంద్రాన్ని ఎంఎల్ఎ వెంకట్రావుతో కలిసి ఆమె ప్రారంభించారు. జిల్లాలో 367 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి, అందుకు అనుగుణంగా సిబ్బందిని, సాంకేతిక నిపుణులను నియమించామని తెలిపారు. మిల్లర్లు, దళారుల ప్రమేయం లేకుండా నేరుగా రైతులకు మద్దతు ధర అందజేస్తున్నామని తెలిపారు. రైతులు వారి పంటకు గిట్టుబాటు ధర లభించేందుకు ఇకెవైసి తప్పనిసరి అన్నారు. రైతులు ముందుగానే ఆర్‌బికెకు వెళ్లి షెడ్యూల్ పనులు పూర్తి చేసుకోవాలని సూచించారు. అనంతరం గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించారు. గర్భిణులకు దుస్తులు, పండ్లు అందచేశారు. ఈ కార్యక్రమంలో వ్యవశాయ శాఖ జెడి ఎస్.మాధవరావు, డిడి వి.బోస్ బాబు, ఎంపిపి బంకా జయలక్ష్మి, జెడ్‌పిటిసి ముప్పిడి లక్ష్మి, సర్పంచ్ రాలంకి మల్లిక, కారుమూరి రమేష్, టి.రమేష్, ఎం.అప్పారావు, పెండ్యాల హరే రామకృష్ణ పాల్గొన్నారు.

10న కౌశల్ క్విజ్ పోటీలు

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

నవంబర్ 10వ తేదీన కౌశల్ క్విజ్ పోటీలు జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తారని జిల్లా కో ఆర్డినేటర్ మేకా సుసత్యరేఖ తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల్లో నిబిడీకృతమై ఉన్న సృజనాత్మకతను వెలికి తీసి, వారిని ప్రోత్సహించేందుకు ఇలాంటి పోటీ పరీక్షలు అవసరం అని ఆమె తెలిపారు. భారతీయ విజ్ఞాన మండలి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సాంకేతిక మండలి ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న కౌశల్ క్విజ్ పోటీలు నవంబర్ పదో తారీకున నిర్వహిస్తామన్నారు. జిల్లా వ్యాప్తంగా 142 పాఠశాలలు రిజిస్ట్రేషన్ ఇప్పటికే చేసుకున్నాయని, గత సంవత్సరం కన్నా ఇది నాలుగు రెట్లు ఎక్కువన్నారు. ప్రభుత్వ పాఠశాలలో ఆన్లైన్ పోటీ పరీక్షలకు ఆదరణ పెరుగుతోంది అనడానికి ఇది తార్కాణం అన్నారు. 10వ తారీఖున ఆన్లైన్ క్విజ్ ఎవరి పాఠశాలలో వారే నిర్వహిస్తారని, ఒక పాఠశాలలో 8వ తరగతి నుంచి గరిష్టంగా పదిమంది, 9వ తరగతి నుంచి గరిష్టంగా పదిమంది పదోతరగతి నుంచి గరిష్టంగా పది మంది విద్యార్థులు పాల్గొనవచ్చు. పరీక్ష ఆన్లైన్ లింక్‌ను వాట్సాప్ గ్రూప్ ద్వారా 142 పాఠశాలలకు 10వ తేదీన ఉదయం పంపిస్తారన్నారు.

సమస్యలు పరిష్కరించాలని పెన్షనర్ల వినతి

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం

తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఎపి రాష్ట్రప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం మంగళవారం ట్రెజరీ అధికారులను కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. జులై 2018 తరువాత రిటైరైన వారికి రివైజ్డు గ్రాడ్యుయుటీ, రివైజ్డు పెన్షన్, అరియర్స్ వెంటనే మంజూరు చేయాలని, జులై 2018 నుండి జులై 2021 వరకు చెల్లించవలసిన బిఆర్‌లు ఎరియర్స్ చెల్లించాలని, 11వ పిఆర్‌సి బకాయిలు వెంటనే చెల్లించాలని, ఇహెచ్‌ఎస్ కార్డువారికి నగదు రహిత వైద్యసేవలు అందించాలని, పెన్షన్లు ప్రతినెల 1వ తేదీన సక్రమంగా అందించాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. వినతిపత్రం అందజేసిన వారిలో అధ్యక్షులు పిల్లా సత్యనారాయణ, అసోసియేట్ ప్రెసిడెంట్ పి.సత్యప్రసాదరావు, కార్యదర్శి బి.సూర్యప్రకాశరావు, ట్రెజరర్ డి.సాయిబాబు తదితరులు ఉన్నారు.

గ్రే ఫియర్స్ కళాశాలలో ఫ్రెషర్స్ డే

ప్రజాశక్తి-గోపాలపురం



సభలో మాట్లాడుతున్న ప్రిన్సిపల్

మండలంలోని దొండపూడి గ్రామంలో గ్రే ఫియర్స్ కళాశాలలో ఫ్రెషర్స్ డే మంగళవారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా గ్రే ఫియర్స్ కళాశాల ప్రిన్సిపల్, కరస్పాండెంట్ ఫాదర్ జోబిన్ జోయ్ మాట్లాడుతూ ఈ కళాశాలలో విద్యార్థుల మేధోశక్తిని మెరుగుపరిచేందుకు, మంచి విద్యార్థులుగా విజయవంతమైన వృత్తి నిపుణులుగా మార్చడానికి ఈ కళాశాల ఎంతగానో శ్రమిస్తోందన్నారు. జూనియర్ సీనియర్ స్టూడెంట్స్ సోదర భావంతో విద్యను అభ్యసించాలని తెలిపారు. విద్యార్థులకు ఉత్తమమైన అభ్యాస వనరులు ఆచరణాత్మక అనుభవం, శిక్షణ పద్ధతులు సన్నద్ధం చయడానికి క్రమశిక్షణ సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన నాణ్యమైన విద్యను అందిస్తామన్నారు. వారి తల్లిదండ్రులు ఆశయాలకు అనుగుణంగా విద్యార్థుల కలలను సాకారం చేసుకోవాలని ఉన్నత శిఖరాలు అధిరోహించేందుకు కష్టపడి చదవాలని ఆయన సూచించారు. విద్యతో పాటు క్రీడలలో రాణించాలని విద్యార్థులకు సూచించారు. అనంతరం ఫ్రెషర్స్ డే సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులు సంప్రదాయ, మోడర్న్ దుస్తుల్లో హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు చేసిన నృత్యాలు ఆకట్టుకున్నాయి. జూనియర్లు, సీనియర్లు తేడా లేకుండా అందరూ కలిసి చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. విద్యార్థులో తమ ఉన్న ప్రతిభాపాటవాలను ఈ సందర్భంగా ప్రదర్శించారు. కొందరు మిమిక్రీతో ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో సెయింట్ మేరీస్ ప్రిన్సిపాల్ మార్గరెట్, కె.చంద్రశేఖర్, కె.చలపతిరావు, జె.రవి కిరణ్ పాల్గొన్నారు.

'ఉపాధి' రికార్డుల పరిశీలన

ప్రజాశక్తి-చాగల్లు

చాగల్లు మండలంలో ఉపాధి హామీ పథకాలు రికార్డులను డ్వామా పీడీ డిజిఎస్ రామ్‌గోపాల్ మంగళవారం సమీక్షించారు. ఉపాధి పనుల రికార్డులను జాబ్ చార్టులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. మండలంలో నిర్దేశించిన పనిదినాల లక్ష్యం కంటే అధిగమించాలని సిబ్బందిని ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశంలో ఆంధ్ర రాష్ట్రం జాతీయ ఉపాధి పనిలో ప్రథమ స్థానంలో ఉందని, తూర్పు గోదావరి జిల్లా రాష్ట్రంలో ప్రథమ స్థానంలో నిలిచిందని చెప్పారు. పని దినాలను ఇంకా పెంచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో చాగల్లు గ్రామపంచాయతీ కార్యదర్శి ఎల్‌వి.రవికుమార్ సూపవైజర్ భాస్కర్ రావు తదితరులు పాల్గొన్నారు



పరీక్షలు నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది

దేశం గర్వించదగ్గ శాస్త్రవేత్త సివి.రామన్

ప్రజాశక్తి-గోపాలపురం




జయంతి వేడుకల్లో పాల్గొన్న విద్యార్థులు

భారత భౌతిక శాస్త్రవేత్త నోబెల్ బహుమతి గ్రహీత సివి రామన్‌ను విద్యార్థులు ఆదర్శంగా తీసుకొని దేశానికి ఉపయోగపడాలని హెచ్‌ఎం జయరామారావు తెలిపారు. సివి రామన్ జయంతి వేడుకను మండలంలోని చిట్యాల పాఠశాలలో విద్యార్థులు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా జయరామారావు మాట్లాడుతూ 18 ఏళ్లకే మెట్రిక్యులేషన్ పూర్తిచేసిన అనంతరం కాంతి యొక్క విక్షేపణపై, ధ్రువాల ఉపరితల ఉద్రిక్తతపై పలు పరిశోధనలు చేసిన గొప్ప మేధావి అని అన్నారు. సివి రామన్ ఎఫెక్ట్ ఆయనకు అంతర్జాతీయ ఖ్యాతిని గడిచిపట్టిందని కొనియాడారు. సంగీతం ధ్వని ప్రకంపనలు సముద్రము యొక్క రంగు వంటి పరిశోధనలే కాక కాంతిని గురించి రామన్ ఎఫెక్ట్ వంటి పరిశోధనల ద్వారా ఆయన నోబెల్ బహుమతి అవార్డు గ్రహీతగా ఖ్యాతి గడించారన్నారు. భారతదేశం గర్వించదగ్గ శాస్త్ర వేత్త సివి రామన్ అని ప్రతి ఒక్కరు ఆయన ఆలోచనలను ఆదర్శంగా తీసుకోవాలని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎస్.రాజశేఖర్, సిఆర్‌పి నాగరాజు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలుకు 20 వేల సంచులు

ప్రజాశక్తి-తాళ్లపూడి



ఆర్‌బికె వద్ద మాట్లాడుతున్న ఆర్‌డిఒ

తాళ్లపూడి మండలంలో రైతుల నుండి ధాన్యం కొనుగోలుకు 20 వేల ఖాళీ సంచులు అందజేసినట్టు కొవ్వూరు ఆర్‌డిఒ మల్లిబాబు తెలిపారు. మంగళవారం తాళ్లపూడిలోని ఆర్‌బికె కేంద్రాలను పరిశీలించారు. అనంతరం రైస్ మిల్లర్స్ అసోసియేషన్ సభ్యులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఖాళీ సంచులను రైతులకు అందజేస్తామని, ఈ సంవత్సరం ధాన్యం కొనుగోలుకు కొత్త నిబంధనలను ప్రభుత్వం ప్రవేశపెట్టిందని, దళారుల ప్రమేయం లేకుండా నేరుగా రైతులు మిల్లర్లకు ధాన్యాన్ని అమ్ముకునే అవకాశం కల్పించిందన్నారు. ధాన్యాన్ని ఆర్‌బికెల వద్ద పరీక్షించి నాణ్యతను బట్టి కొనుగోలుకు సిఫార్సు చేస్తారని ఆర్‌డిఒ అన్నారు. ఆయన వెంట తహశీల్దార్ టి.రాధిక, ఆర్ఐ క్రాంతి రేఖ, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు సింహాద్రి జనార్ధనరావు తదితరులు ఉన్నారు.

క్యాన్సర్ బాధితులకు సూచనలు

ప్రజాశక్తి - ఉండ్రాజవరం

కుటుంబ డాక్టర్ విధానములో భాగంగా మంగళవారం మండలంలోని సూర్యారావుపాలెం, గ్రామ ఆరోగ్య ఉప కేంద్రంలో వేలివెన్ను ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ ఎస్‌జె.ఇర్ఫాన్ ఆధ్వర్యంలో 104 వాహన వైద్యులు డాక్టర్ బి.వెంకటేశ్వరావు పర్యవేక్షణలో వైద్య సేవలు అందించారు. ఇద్దరు కేన్సర్ వ్యాధిగ్రస్తులను వారి ఇంటి వద్ద పరామర్శించి, సూచనలు అందించారు. 28 మంది బిపి, డయాబెటిస్ వ్యాధిగ్రస్తులను పరీక్షించారు. సుమారు 50 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి, వారికి అవసరమైన మందులు పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లలితా శ్రీనివాస్, సచివాలయ కార్యదర్శి వై.బాలకష్ణ, ఎంఎల్‌హెచ్‌పి.కుమారి, జి.కల్యాణి, కెడివిఎల్.కుమార్, జె.శ్రీనివాసరావు, కె.నాగమణి, విలేజ్ హెల్త్ సెక్రెటరీ ఎస్.పద్మావతి, హెల్త్ అసిస్టెంట్ జి.రమేష్, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

దాడి చేసిన వారిని అరెస్టు చేయాలి

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం

ఎరుకల కులస్తులపై దాడి చేసే వారిని తక్షణమే ఎస్‌సి, ఎస్‌టి అట్రాసిటీ కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని కుల నిర్మూలన పోరాట సమితి ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు కోనాల లాజర్ డిమాండ్ చేశారు. రాజమహేంద్రవరం ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితులను మంగళవారం ఆయన పరామర్శించారు. మున్సిపల్ కమిషనర్, ఫారెస్ట్ అధికారి నేతృత్వంలో స్థానికంగా ఉన్న ఎరుకుల కులస్తులపైన పైన తమిళనాడు నుంచి వచ్చి దాడి చేసిన వారిని అరెస్టు చేయాలని లేని పక్షంలో దళిత ప్రజా సంఘాల ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన చేపడతామని హెచ్చరించారు.

న్యాయంలో పేద, గొప్ప తేడా లేదు


ప్రజాశక్తి-రాజమహేంద్రవరం

న్యాయం విషయంలో పేద గొప్ప తేడా లేదని జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి సీనియర్ సివిల్ జడ్జ్ కె.ప్రత్యూషకుమారి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజల న్యాయ సాధికారకత విషయమై ప్రతి ఒక్కరికీ సమ న్యాయం జరగడం కోసం జిల్లా, మండల న్యాయ సేవదికార సంస్థ పని చేస్తుందని తెలిపారు. అక్టోబర్ 31 నుంచి నవంబర్ 13 వరకు అవగాహన, న్యాయ విస్తరణ కోసం జిల్లాలోని అన్ని కోర్టుల్లో వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ఆమె తెలిపారు. 1987 న్యాయ సేవల చట్టం ప్రకారం కోర్టుల పరిధిలో న్యాయ సేవాధికార సంస్థ ఏర్పాటు చేసి తగిన సూచనలు, సలహాలు ఇవ్వడం కోసం పని చేస్తున్నట్లు పేర్కొన్నారు. 16 ఏళ్ల కిందట మరణించిన ఉద్యోగి కుమార్తె మీరాబాయికి పెన్షన్ మంజూరు కోసం ప్యానల్ అడ్వకేట్ పి.లలిత చేసిన కృషిని ఆమె అభినందించారు.

ముస్లిముల్లో గందరగోళం సృష్టించొద్దు

ప్రజాశక్తి- రాజమహేంద్రవరం

రాష్ట్ర ప్రభుత్వం ముస్లిం సామాజిక వర్గంలో గందరగోళం సష్టిస్తోందని టిడిపి నూర్ బాషా సాధికార సమితి రాష్ట్ర కన్వీనర్ షేక్ సుభాన్ అన్నారు. ఈ మేరకు ఆయన మంగళవారం ఒక ప్రకటన విడుదల చేసారు. నూర్ బాషా, దూదేకుల, పింజారి, మెహతర్ ముస్లిం సామాజిక వర్గాలకు వైఎస్సార్ షాదీతోఫా వర్తింపచేస్తున్నట్టు రాష్ట్ర ప్రభుత్వ మైనారిటీ సంక్షేమశాఖ కార్యదర్శి ఇంతియాజ్ విడుదల చేసిన ప్రకటన గందరగోళానికి కారమన్నారు. టిడిపి అధికారంలో ఉన్న సమయంలో ఇస్లాం మతాచారం ప్రకారం జీవనం సాగించే ముస్లింలందరికీ దుల్హన్ (షాదీ తోఫా)ను వర్తింపజేసినట్టు తెలిపారు. ఒసిల్లో ఉన్న ముస్లింలు, బిసి-ఇ, బిసి-బి, బిసి-ఎలో ఉన్న ముస్లింలందరికీ పథకాన్ని వర్తించేలా టిడిపి ఈ పథకం అమలు చేసిందన్నారు. ఇప్పుడు అధికారంలో ఉన్న వైసిపి ప్రభుత్వం తాము బిసి-ఎ కేటగిరీలో ఉన్న మెహతర్ ముస్లింలకు, బిసి-బిలోని దూదేకుల, నూర్‌బాషా ముస్లిం సామాజిక వర్గానికి వైఎస్ఆర్ తోఫాను వర్తింప చేస్తున్నట్టు ప్రకటించడం దారుణమన్నారు. తమ ప్రభుత్వం కొత్తగా వారిని గుర్తించి ఈ పథకాన్ని అమలు చేస్తున్నట్టు ప్రచారం చేసుకోవడం ముస్లింలలో అపోహలకు కారణం అవుతుందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఈ పథకాన్ని అన్ని వర్గాల్లో ఉన్న ముస్లింలకు అమలు చేయాలే తప్ప గందరగోళాన్ని సష్టించడానికి ప్రయత్నించవద్దని సుభాన్ సూచించారు.



ప్రజాధనం దుర్వినియోగం తగదు

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం

గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా జగన్ ప్రభుత్వం ప్రజాధనాన్ని ఇష్టానుసారంగా దుర్వినియోగం చేస్తోందని టిడిపి సీనియర్ నాయకులు, మాజీ ఎంఎల్‌సి ఆదిరెడ్డి అప్పారావు మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రభుత్వం ప్రత్యేకంగా నియమించిన 45 మంది సలహదారులకు ప్రతి నెలా అప్పనంగా చెల్లిస్తున్న కోట్లాది రూపాయలే అందుకు నిదర్శనమని ఆరోపించారు. దేశం మొత్తాన్నీ పరిపాలించే మోదీ ప్రభుత్వానికీ అంత మంది సలహాదారులు లేరని, అతి పెద్ద రాష్ట్రమైన ఉత్తరప్రదేశ్‌తో పాటు మరే ఇతర రాష్ట్రానికి సలహాదారులు లేరన్నారు. ఆశ్రితులను అడ్వయి జర్లుగా కూర్చోబెట్టి రూ.కోట్లాది ప్రజాధనాన్ని సంతర్పణ చేయడం ఒక్క ఆంధ్రప్రదేశ్‌లోనే జరుగుతోందన్నారు. ఏకంగా 45 మంది సలహాదారులపై మూడేళ్లలో రూ.83 కోట్లకు పైనే ఖర్చుపెట్టిన జగన్ సర్కారు.. మొత్తంగా ఐదేళ్లలో రూ.138 కోట్లు వారికి సమర్పించనుందని పేర్కొన్నారు. చట్ట బద్ధత ఏ మాత్రం లేని సలహాదారుల పదవులను అస్మదీయులకు కట్టబెట్టి.. ప్రజాధనాన్ని ఫలహా రంగా పంచిపెట్టే హక్కు ఎవరిచ్చారని ప్రశ్నించారు. పైగా వారికి కేబినెట్ ర్యాంకు, కారు, బంగ్లా, సిబ్బంది.. సకల సదుపాయాలు ఎక్కడికెళ్లినా రాచమర్యాదలని, ఒకరిద్దరికి తప్పితే.. మిగతావారికి పనే లేదని విమర్శించారు. ప్రాణాలు హరిస్తున్న గుంతల రోడ్డుపై తట్టెడు మట్టి వేయడానికి, ఉద్యోగులకు సకాలంలో వేతనాలు వేసేందుకు సొమ్ములు ఉండవు కాని సలహాదారుల ఖాతాల్లోకి మాత్రం క్రమం తప్పకుండా సొమ్ములు జమవుతూనే ఉంటాయన్నారు. ఏదో రూపంలో ఉపయోగపడ్డారని కొందరిని ఏరికోరి సలహాదారులుగా తీసుకుని ప్రజల సొమ్మును దోచిపెడుతున్న సర్కారు తీరును అందరూ గమనిస్తున్నారన్నారు.

లూథరన్ చర్చ్ ఆస్తులకు రక్షణ కల్పించాలి

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం

స్థానిక సువిశేషపురంలోని లూథరన్ చర్చ్‌ను పాస్టర్ వినోద్ ప్రేమ్‌కుమార్, మరో మూడు కుటుంబాలకు చెందిన వారు కబ్జా చేసి, చర్చ్ ఆస్తులను దుర్వినియోగం చేస్తున్నారని చర్చ్ సభ్యురాలు డాక్టర్ గొల్ల కవిత మారిట ఆరోపించారు. కబ్జాదారుల నుంచి చర్చ్‌ని, పాస్టర్ గహాన్ని విడిపించాలని ఆమె అధికారులను కోరారు. స్థానిక ప్రెస్ క్లబ్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కవిత మారిట మాట్లాడుతూ, చర్చ్‌లో జరుగుతున్న నిధులు దుర్వినియోగం, అవకతవకలపై తాను 2018 నుంచి పోరాడుతున్నట్టు చెప్పారు. ఈ క్రమంలో తనపై పలుమార్లు భౌతిక దాడులు జరిగాయని వివరించారు. పాస్టర్ వినోద్ ప్రేమ్ కుమార్‌కు పారిష్ పాస్టర్‌గా మూడేళ్ల పదవీ కాలం 2022 మే 31తో పూర్తయినప్పటికీ, చర్చ్‌ను విడవడం లేదన్నారు. చర్చ్ బ్యాంకు ఖాతా నిర్వహణ పాస్టర్, కోశాధికారి నిర్వహణలో ఉంటుందన్నారు. వాస్తవానికి చర్చ్‌కి సంబందించిన అకౌంట్ యూనియన్ బ్యాంక్, వీరభద్రపురం బ్రాంచిలో ఉందని, చర్చ్‌కి సంబంధించిన నిధులు ఆ అకౌంట్‌లో జమచేయకుండా, వీరు స్వంతగా పాస్టర్ వినోద్ ప్రేమ్ కుమార్ తన పేరు మీద ఐడిబిఐ బ్రాంచిలో అకౌంట్ తెరచి, నిధులు ఆ అకౌంట్ కు మళ్లిస్తున్నారన్నారు. నిధులు జమ, ఖర్చు విషయంలో పారదర్శకత లేదని, ఎఇఎల్‌సి నిబంధనల మేరకు ఇది చాలా విరుద్ధమన్నారు. గతంలో వచ్చిన ఆర్థిక అవకతవకల ఆరోపణల నేపథ్యంలో పాస్టర్ వినోద్ ప్రేమ్ కుమార్ తనకు చెందిన వారితో ఇంటర్నల్ ఆడిటింగ్ కమిటీని ఏర్పాటు చేశారని, చర్చ్ ఖాతా జాయింట్ అకౌంట్‌లో ఉండగా కేవలం ఒకరి వల్లే అవకతవకలు ఎలా జరుగుతాయని ప్రశ్నించిన వారిపై తన వారితో పాస్టర్ దాడులు చేయిస్తున్నారని ఆరోపించారు. చర్చ్‌లో జరిగిన ఆర్థిక అవకతవకలపై ఎఇఎల్‌సి ఆడిటర్‌ను నియమించి పంపగా, పాస్టర్ తన అనుయాయులతో బెదిరించి, వెనక్కి పంపించేశారని ఆరోపించారు. చర్చ్‌కు సంబంధించిన అకౌంట్ పుస్తకాలతో ఎఇఎల్‌సి కార్యాలయానికి రావాల్సిందిగా ఆదేశించగా, కేవలం కోశాధికారి మాత్రమే సహకరించగా పాస్టర్ మాత్రం సహకరించలేదన్నారు. చర్చ్‌లో అవకతవకలను ప్రశ్నిస్తున్న తనను ప్రాథమిక సభ్యురాలివి కాదు, మాట్లాడే హక్కు లేదు అంటూ అవమానించారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎఇఎల్‌సి వినోద్ ప్రేమ్ కుమార్‌ను తాత్కాలికంగా పాస్టర్‌గా తొలగించి, ఆయన స్థానంలో సాల్మన్ చక్రవర్తిని నియమించగా, ఆయన విధుల్లోకి చేరకుండా బెదిరింపులకు పాల్పడ్డారన్నారు. చర్చ్‌ను, పాస్టర్ గృహాన్ని కబ్జా చేసి, రౌడీయిజానికి పాల్పడుతున్నారని, వీరి నుంచి చర్చ్‌కు, చర్చ్ ఆస్తులకు రక్షణ కల్పించాలని అధికారులను కోరారు. ఈ సమావేశంలో మేడిది జాన్ విల్సన్, లిల్లీ పుష్ప, కానేటి విజయకుమార్, కుమారి పాల్గొన్నారు.



డిఆర్ఓ శ్రీధర్‌రెడ్డికి క్రీడల ఆహ్వాన పత్రికను అందజేస్తున్న జిల్లా అధ్యక్షుడు త్రినాథ్

11 నుంచి రాష్ట్ర స్థాయి రెవెన్యూ క్రీడలు

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

రెవెన్యూ ఉద్యోగులపై ఉన్న తీవ్ర ఒత్తిడిని అధిగమించడానికి క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు ఒక భాగమని గ్రహించి గుంటూరులో ఈ నెల 11,12,13 తేదీల్లో ఈ క్రీడా ఉత్సవాలు నిర్వహించడానికి ఏర్పాట్లు చేస్తున్నట్లు రెవెన్యూ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు పితాని త్రినాథ్ పిలుపు నిచ్చారు. మంగళవారం 6వ రాష్ట్రస్థాయి రెవెన్యూ క్రీడలకు సంబంధించిన ఆహ్వాన పత్రికను కలెక్టర్లో డిఆర్ఓ శ్రీధర్‌రెడ్డికి అందజేశారు. ఈ సందర్భంగా త్రినాథ్ మాట్లాడుతూ రాష్ట్రస్థాయిలో రెవెన్యూ విభాగంలో పనిచేస్తున్న క్రింది స్థాయి నుంచి పైస్థాయి వరకు ఉద్యోగులందరూ ఈ క్రీడల్లో పాల్గొంటారన్నారు. క్రీడలను, సాంస్కృతిక ఉత్సవాలను విజయవంతం చేయాలని రెవెన్యూ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు పితాని త్రినాథ్ ఉద్యోగులను కోరారు. కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి సుబ్బారావు, సభ్యులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కమిషనర్ రమేష్

నేటి నుంచి ఓటర్ కార్డుల సవరణ

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

ఓటరు కార్డు సవరణకు డిసెంబర్ 8వ తేదీ వరకు అవకాశం ఉందని కాకినాడ నగరపాలక సంస్థ కమిషనర్ కె.రమేష్ తెలిపారు. బుధవారం నుంచి నెల రోజులపాటు జరిగే ఈ ప్రక్రియలో ఓటర్లు ఏవైనా సవరణలు ఉంటే చేసుకోవచ్చునన్నారు. మంగళవారం సాయంత్రం స్మార్ట్‌సిటీ కార్యాలయంలో ఓటర్ల కార్డుల్లో సవరణ, ఆధార్ అనుసంధానంపై బూత్‌లెవెల్ అధికారులతో జరిగిన సమావేశంలో ఈ నెల 19, 20, డిసెంబర్ 4వ తేదీలలో సవరణల కోసం ప్రత్యేక శిబిరాలు కూడా ఏర్పాటు చేశామన్నారు. బూత్‌లెవెల్ అధికారులు ఆధార్‌ను అనుసంధానం చేసే ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని కమిషనర్ కోరారు. ఇప్పటి వరకు 67 శాతం అనుసంధాన ప్రక్రియ పూర్తయిందని, మిగిలిన శాతాన్ని కూడా వేగవంతంగా పూర్తి చేయాలని కోరారు. సమావేశంలో డిప్యూటీ కమిషనర్ కోన శ్రీనివాస్, బూత్‌లెవెల్ అధికారులు పాల్గొన్నారు.



పేదవృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేస్తున్న వాకర్స్ సభ్యులు

వృద్ధులకు దుప్పట్ల పంపిణీ

ప్రజాశక్తి - కాకినాడరూరల్

రమణయ్యపేట రాజీవ్ గాంధీ కళాశాల కాలువ గట్టు ప్రాంత వృద్ధులకు శ్రీవర్ధిని పుట్టినరోజు పురస్కరించుకుని భాగ్యలక్ష్మి, శంకర్ల సౌజన్యంతో దుప్పట్ల పంపిణీ చేశారు. శ్రీవర్ధిని రవిశంకర్ పట్నాయక్, అడబాల రత్న ప్రసాద్, డాక్టర్ శిరీష, శ్రీ నగేష్, రాఘవరావు తదితరులు శుభాకాంక్షలు తెలియజేశారు.

గ్రామస్తుల సహకారం మరువలేనిది

ప్రజాశక్తి-తాళ్లపూడి

రాష్ట్రంలోనే పైలెట్ ప్రాజెక్టుగా నిర్మాణం అవుతున్న గజ్జరం-గోపవరం రోడ్డు నిర్మాణంలో గ్రామస్తులు రోడ్డు పక్కనే గల ఆక్రమిత నిర్వాసితులు అందిస్తున్న సహకారం మరువలేనిదని ఎపిఆర్‌డిసి చైర్మన్ కె.సుబ్బరాజు అభినందించారు. మంగళవారం మండలానికి వచ్చిన ఆయన వారితో మాట్లాడారు. గజ్జరం గోపవరం గ్రామాల మధ్య నిర్మితమవుతున్న ఈ రోడ్డు మార్జిన్‌లో నివసిస్తున్న 14 కుటుంబాల వారు ఉంటున్న స్థలాలను స్థలాలను ఖాళీ చేసి అందజేశారని, గ్రామ సర్పంచ్ డాక్టర్ గండి రాంబాబు తెలిపారు. ప్రభుత్వం తనకు ఇస్తున్న గౌరవ వేతనాన్ని నివాసాలను పోగొట్టుకున్న కుటుంబాలకు అందజేస్తున్నానని అన్నారు. ఆ కుటుంబాల్లో అనాథ పేద వద్ధురాలు వి.సీతామహాలక్ష్మికి రూ.లక్ష అందజేశారు. మిగిలిన కుటుంబాలకు ఒక కుటుంబానికి రూ.పది వేల చొప్పున ఆర్థిక సాయం అందజేశారు. వీరిలో గాయత్రి అనే లబ్ధిదారు తనకు వచ్చిన రూ.పది వేలను వృద్ధ మహిళకు అందజేయడంతోఆమె ఉదారతకు చలించిన చైర్మన్ తిరిగి చెల్లించే విధంగా రూ.60 వేల ఆర్థిక సహాయాన్ని గాయత్రికి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి జొన్నకూటి పోసిరాజు, వైసిపి మండల శాఖ అధ్యక్షులు కాకర్ల వెంకటేశ్వరరావు, ఎంపిటిసి చిన్నబ్బాయి, వైసిపి నాయకులు వల్లభని శ్రీహరి, కాకర్ల చంద్రశేఖర్, గన్నిన రత్నాజీ, పంచాయతీ కార్యదర్శి హేమంతి, సచివాలయ సిబ్బంది ఉన్నారు.

సింగవరంలో ఫ్యామిలీ ఫిజీషియన్

ప్రజాశక్తి - సీతానగరం

మంగళవారం సింగవరంలో ఫ్యామిలీ ఫిజీషియన్ పోగ్రాం నిర్వహించారు. గ్రామ సచివాలయంలో సర్పంచ్ సంగన చినపోశియ్య శిబిరాన్ని ప్రారంభించారు. 73 మంది రోగులను పరీక్షించారు. డాక్టర్ ఎన్.రాజు మాట్లాడుతూ గర్భిణులు, బిపి, సుగర్ ఉన్న రోగులను పరీక్షించి వారికి తగిన మందులు ఇచ్చినట్టు చెప్పారు. ఈ ఫ్యామిలీ కాన్సెప్ట్‌లో రాలేని వారు ఎవరైనా అంటే వాళ్ల ఇంటి వద్దకు వెళ్లి వారిని పరీక్షించి వారికి కూడా తగిన మందులు ఇచ్చినట్టు చెప్పారు. స్థానిక ఎంపిపి స్కూల్, హైస్కూల్‌లో విద్యార్థులకు ఆరోగ్యం పట్ల సూచనలు సలహాలు ఇచ్చినట్టు చెప్పారు. డెంగ్యూ, మలేరియా రోగులను పరీక్షించి వారికి తగిన మందులు ఇస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైద్య సిబ్బంది, 104 సిబ్బంది, ఆశ వర్కర్లు సూపర్వైజర్లు తదితరులు పాల్గొన్నారు.

సీతానగరం విద్యార్థినికి పురస్కారం

ప్రజాశక్తి - సీతానగరం

సత్యసాయి సేవా సంస్థలు రాష్ట్రస్థాయిల నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో సీతానగరం ప్రభుత్వ కళాశాల విద్యార్థిని దూళ్ల వెంకట ప్రసన్న జిల్లా స్థాయిలో ద్వితీయ బహుమతి లభించింది. సీతానగరం శ్రీ సత్య సాయి సేవాసమితి సబ్ జోన్ కన్వీనర్ సత్యసాయి బాబా మాట్లాడుతూ భారతీయ సంస్కృతి - విశిష్టత అనే అంశంపై పోటీలు జరిగాయి. గెలుపొందిన విద్యార్థులకు రాజమహేంద్రవరం సత్యసాయి గురుకులంలో బహుమతి ప్రదానోత్సవం నిర్వహించారు. డిఇఒ ఎస్.అబ్రహాం పాఠశాల, కళాశాల, జిల్లా స్థాయి విజేతలకు మెమెంటోలు, ప్రశంసా పత్రాలు అందజేశారని తెలిపారు.

'జగనన్న పాల వెల్లువ'పై సమీక్ష

ప్రజాశక్తి-గోపాలపురం

దళారుల చేతిలో మోసపోకుండా పాడి రైతులకు గిట్టుబాటు ధర లభించేలా రాష్ట్రంలో పాడి పరిశ్రమను అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని పశుసంవర్ధక శాఖ జెడి డాక్టర్ సత్య గోవింద్ అన్నారు. స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో జగనన్న పాల వెల్లువపై మంగళవారం ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సత్య గోవింద్ మాట్లాడుతూ. ఈ నెల 21వ తేదీ నాటికి అమూల్ కంపెనీ ద్వారా పాల సేకరణ కార్యక్రమాన్ని చేపట్టెందుకు చర్యలు తీసుకోవాలని ఎంపిడిఒ ఆర్.శ్రీదేవిని కోరారు. గ్రామాల్లో ఇందుక సంబంధించి గ్రామ సభలు నిర్వహించాలన్నారు. రైతులు పాడిద్వారా నష్టపోకుండా ఈ కేంద్రాలు ఉపయోగపడతాయన్నారు.

మతసామరస్య రక్షణలో కమ్యూనిస్టులు

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం

మతసామరస్యాన్ని కాపాడడంలో కమ్యూనిస్టులు ముందుంటారని మాజీ ఎంఎల్‌సి ఎంవిఎస్.శర్మ అన్నారు. సిపిఎం రాష్ట్ర రాజకీయ శిక్షణ తరగతులు మంగళవారం స్థానిక వైఎంవిఎ హాల్లో ప్రారంభమయ్యాయి. పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యుడు ఎవి.నాగేశ్వరరావు ప్రిన్సిపల్‌గా వ్యవహరించగా ఎంవిఎస్.శర్మ పాఠాన్ని బోధించారు. స్వాతంత్రోద్యమంలో మతాలు, కులాలు, ప్రాంతాల భేదం లేకుండా బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా ఐక్యంగా పోరాడారని అన్నారు. ప్రజల నమ్మకాన్ని రాజకీయంగా కొన్ని శక్తులు సొమ్ము చేసుకుంటున్నాయని అన్నారు. మతతత్వ శక్తులు, కార్పొరేట్ శక్తులు ఒకటై ప్రజలను ముంచుతున్నాయన్నారు. ప్రజల సమస్యలను పక్కన పెట్టి అనవసర విషయాలను తెరపైకి తెచ్చి పబ్బం గడుపుకుంటున్నాయన్నారు. స్వాతంత్రోద్యమం ప్రజలకు ఇచ్చిన హక్కులు నేడు హరించేస్తున్నారని, సంక్షేమ రాజ్యం స్థానంలో ప్రతిదీ ప్రయివేటుపరం అవుతోందన్నారు. ఈ తరగతల్లో పార్టీ జిల్లా కార్యదర్శి టి.అరుణ్, సీనియర్ నాయకులు టిఎస్.ప్రకాష్, ఎస్. ఎస్ఎస్.మూర్తి, టి.సావిత్రి, పి.వెంకటేశ్వరరావు, జిల్లా కమిటీ సభ్యులు పి.తులసి, బి.పవన్, బి.రాజులోవ, కెఎస్‌వి.రామచంద్ర రావు, రాజా, 26 జిల్లాల జిల్లా కమిటీల సభ్యులు పాల్గొన్నారు.



శిక్షణ తరగతుల్లో మాట్లాడుతున్న శర్మ

స్కేటింగ్ విజేతలకు కలెక్టర్ అభినందన

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

ఇటీవల విశాఖపట్నంలో జరిగిన స్కేటింగ్ పోటీల్లో పతకాలు సాధించిన కాకినాడ విద్యార్థులను కలెక్టర్ కృతికా శుక్లా, తూర్పుగోదావరి జిల్లా రోలర్ స్కేటింగ్ అసోసియేషన్ ఛైర్మన్ ఎంఎల్‌ఎ ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డి అభినందించారు. మంగళవారం కలెక్టరేట్‌లో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, స్కేటింగ్ అసోసియేషన్ ప్రతినిధులు కలెక్టర్ కతికా శుక్లా, ఎంఎల్‌ఎ ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డిలను కలిశారు. ఈ సందర్భంగా వారు స్కేటింగ్ అసోసియేషన్, కోచ్‌లను అభినందించారు. వివేకానంద పార్కులోని స్కేటింగ్ రింక్ నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తిచేసి, అందుబాటులోకి తెచ్చేందుకు కృషి చేయనున్నట్లు తెలిపారు. ఇటీవల విశాఖపట్నంలో జరిగిన స్కేటింగ్ పోటీల్లో కాకినాడ నుంచి 35 మంది పాల్గొని 51 పతకాలు సాధించినట్లు కోచ్ వి.ఈశ్వర్ కుమార్ తెలిపారు. డిసెంబర్‌లో బెంగళూరులో జరగనున్న జాతీయస్థాయి పోటీలకు 14 మంది ఎంపికైనట్లు వెల్లడించారు. కలెక్టర్‌ను కలిసిన వారిలో రోలర్ స్కేటింగ్ అసోసియేషన్ ప్రెసిడెంట్ రాజగోపాల్, ప్రధాన కార్యదర్శి దొరస్వామి, అసోసియేషన్ సభ్యులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



రోలర్ స్కేటింగ్ విద్యార్థులను అభినందిస్తున్న కలెక్టర్ కృతిక శుక్లా



ఒకే కాన్పు లో జన్మించిన కవలలు

ఒకే కాన్పులో ముగ్గురి జననం

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్:

కాకినాడ రమ్య హాస్పిటల్‌లో డాక్టర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అల్లవరం మండలం కొత్తలంక గ్రామానికి చెందిన కరుణ కుమారి ఒకే కాన్పులు ఇద్దరు మగ పిల్లలు, ఒక ఆడపిల్లకు జన్మనిచ్చింది. అదేవిధంగా కాకినాడ జిల్లా కాజులూరు మండలానికి అనుసూరి మంజూరుకు చెందిన సుధారాణికి ఒక ఆడ, మగ కవల పిల్లలు, కాకినాడకు చెందిన రమాదేవికి ఇద్దరు ఆడపిల్లలు జన్మించినట్టు డాక్టర్ ప్రభావతి తెలిపారు. ఒకే రోజు ఈ హాస్పిటల్‌లో ముగ్గురు గర్భిణులు కవలలకు జన్మనివ్వడం ఇదే మొదటి సారి అని డాక్టర్ ప్రభావతి తెలిపారు.

కాకినాడ ఎస్‌పిడిఒగా మురళీకృష్ణారెడ్డి

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

కాకినాడ ట్రాఫిక్ డిఎస్పీగా పని చేస్తున్న పి.మురళీకృష్ణా రెడ్డిని కాకినాడ సబ్ డివిజన్ పోలీస్ అధికారిగా నియమిస్తూ రాష్ట్ర హోం శాఖ మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఇప్పటివరకు ఎస్‌పిడిఒగా పని చేస్తున్న భీమారావు మంగళగిరి పోలీస్ హెడ్ క్వార్టర్లో రిపోర్ట్ చేయాలని ఆదేశాలు జారీ చేశారు.

ముంపు నివారణపై శాశ్వత చర్యలకు డిమాండ్

- కౌలు రైతుల సమస్యలపై కలెక్టర్‌కు వినతి

ప్రజాశక్తి- తాళ్లరేవు

గోదావరికి వరదలు వచ్చిన సమయంలో ముందు జాగ్రత్తగా పలుచోట్ల స్లూయిజ్ గేట్లు మూయకపోవడం వల్ల మండల రైతాంగం పంట పొలాలు ముంపు బారిన పడి నష్టపోతున్నారని ముంపు నివారణకు శాశ్వత చర్యలు చేపట్టాలని సోమవారం తాళ్లరేవులో జరిగిన జిల్లా స్పందన కార్యక్రమంలో అధికారులకు వినతి పత్రం ఇచ్చినట్టు కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి వళ్ళు రాజుబాబు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. కౌలు రైతుల సమస్యలు పరిష్కరించాలని జిల్లాలో ఉన్న మురుగు కాలవలు, పంట కాలువలు బాగు చేయాలని, మురుగు కాలవల్లో వాటర్ గోదావరిలో దిగే చోట గేట్లు నిర్మించాలని కోరుతూ ఆంధ్ర ప్రదేశ్ కౌలు రైతు సంఘం ఆధ్వర్యంలో తాళ్ళరేవు ఎండిఓ ఆఫీస్ వద్ద నిర్వహించిన స్పందనలో రాజుబాబు అధికారులకు వివరించామన్నారు. నీలపల్లి, జార్జిపేట గ్రామాలలో పందులు పంటలను నాశనం చేయడాని అరికట్టాలని ఇంజరం, గ్రాంటు గ్రామాలకు సంబంధించిన పొలాల మురుగనీరు గోదావరిలో దిగే చోట గేట్లు వేయించాలని, భూ యజమానితో సంబంధం లేకుండా కౌలు రైతులకు గుర్తింపు కార్డు ఇవ్వాలని కోరారు. కౌలు రైతులందరినీ ఈ క్రాప్‌లో చేర్చాలని కౌలు రైతుల, చిన్న సన్న కారు రైతు మిత్ర గ్రూపుల రుణాలు మాఫీ చేయాలని, భూమి నిబంధన సదలించి కులంతో సంబంధం లేకుండా ప్రతి కౌలు రైతుకు రైతు భరోసా వర్తింప చేయాలని కోరారు. ప్రభుత్వం అమలు చేస్తున్న నవరత్నాల్లో భాగంగా సొంత భూమిలేని కౌలు రైతుకు 50 సెంట్లు భూమి ఇవ్వాలని ప్రభుత్వ రాయితీలు అన్ని కౌలు రైతులకు అందేలా చర్యలు తీసుకోవాలని, మురుగు కాలువలు పంట కాలువలు వెంటనే బాగు చేయా లని కౌలు కార్డు ఉన్నా లేకపోయినా ధాన్యం అమ్ముకునే విధంగా అమ్మిన ధాన్యానికి 21 రోజుల్లో డబ్బులు చెల్లించాలని ఆ డబ్బులు సాగురైతే అకౌంట్లో వెయ్యాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కృతిక శుక్లాకు, జడ్‌పి సీ.ఈ.వో. సత్యనారాయణకు వినతి పత్రాలు అందజేశారు.. సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని అధికారులు హామీ ఇచ్చారని తెలిపారు. కార్యక్రమంలో నీలపల్లి రైతులు వాసంశెట్టి సత్తిబాబు, ఎం ప్రభాకర్, రావు పి.ఏడుకొండలు, కౌలు రైతులు పాల్గొన్నారు.



కౌలు రైతులతో వళ్ళు రాజుబాబు

సెలూన్ రంగంలోకి రిలయన్స్ ప్రవేశాన్ని నిలువరించాలి

ప్రజాశక్తి - కాకినాడ


క్షౌరవృత్తిలోకి (సెలూన్) బడా కంపెనీ సంస్థ రిలయన్స్ రాకుండగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అడ్డుకోవాలని ధన్వంతరి నాయీ బ్రాహ్మణ సమాఖ్య డిమాండ్ చేసింది. మంగళవారం కాకినాడలోని సంఘ కార్యాలయంలో జరిగిన సమాఖ్య సమావేశంలో సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు సుందరపల్లి గోపాలకృష్ణ మాటాడుతూ క్షౌరవృత్తిలోకి రిలయన్స్ సంస్థ రావడం అంటే ఆ వృత్తిదారుల జీవనోపాధికి నష్టం చేయడమేనన్నారు.

వృత్తిదారుడు చాలా కష్టాలు పడుతున్నాడని పూట గడవక ఆత్మహత్య చేసుకున్న సంగతిని సుందరపల్లి గుర్తు చేశారు. తక్షణమే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కులవృత్తులలో కార్పొరేట్లు ప్రవేశించకుండా అడ్డుకోవా లన్నారు. సమావేశంలో రాష్ట్ర గౌరవ సలహాదారుడు లంక అప్పారావు, కాకినాడ జిల్లా అధ్యక్షుడు పొన్నాడ సత్యనారాయణ, రూరల్ మండల అధ్యక్షుడు కోట ఉమా, వీరబాబు, మాణిక్యం, శ్రీనివాస్, ప్రసాద్ పాల్గొన్నారు.

పారదర్శకంగా ధాన్యం కొనుగోలు

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం

ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌లో మద్దతు ధరకు ధాన్యం కొనుగోలు పూర్తి పారదర్శకంగా చేపట్టాలని ముఖ్యమంత్రి స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారని పౌర సరఫరాలశాఖ విసి అండ్ ఎండి జి.వీరపాండ్యన్ స్పష్టం చేశారు. గన్నీ బ్యాగులు, బ్యాంకు గ్యారంటీ, రవాణా, రైతులకు ఖరీఫ్ సీజన్‌లో కొనుగోలుపై అవగాహన కోసం అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని కమిషనర్ హెచ్.అరుణ్ కుమార్ అన్నారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్ నుంచి రాష్ట్ర పౌర సరఫరాల కమిషనర్ హెచ్.అరుణ్ కుమార్, కలెక్టర్ మాధవీలత, జెసి శ్రీధర్ పాల్గొన్నారు. రాష్ట్ర స్థాయిలో ఖరీఫ్ 2022-23 ధాన్యం సేకరణపై వీడియో కాన్ఫరెన్స్‌ను అమరావతి నుంచి జిల్లా కలెక్టర్లతో వీర పాండ్యన్ విసి నిర్వహించారు. రైతులు స్వంతంగా వాహనాలు సమకూర్చుకుంటే వారికి ధాన్యం సరుకు రవాణా విషయంలో పూర్తి స్వేచ్ఛ ఇస్తామని చెప్పారు. పౌర సరఫరాల కమిషనర్ హెచ్. అరుణ్ కుమార్ సమీక్ష నిర్వహిస్తూ, ధాన్యం సేకరణకు సంబంధించి పూర్తి స్థాయి కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసుకుని ఆచరణలో పెట్టడానికి చొరవ చూపాలన్నారు. ముఖ్యంగా కోర్ సమస్యల విషయంలో మరింత దృష్టి పెట్టాలని ఆదేశించారు. ధాన్యం సేకరణకు సరిపడే గన్నీ బ్యాగులు ప్రతి ఆర్‌బికెకు వచ్చే ధాన్యానికి అనుసంధానంగా సిద్ధం చేసుకోవాలన్నారు. కస్టమైజ్డ్ మిల్లింగ్ రైస్, బ్యాంకు గ్యారంటీ, లేబర్ (హమాలీస్), రవాణా, వే బ్రిడ్జెస్, పరికరములు, సిబ్బంది, రైతులకు ధాన్యం కొనుగోలుకు సంబంధించి ప్రక్రియపై అవగాహన కల్పించడం కూడా బాధ్యతగా చేపట్టాలన్నారు. హమాలీ ఛార్జీలు, సరుకు రవాణా చార్జీలు ధరలను హేతుబద్ధంగా ప్రభుత్వం నిర్ణయించిందని చెప్పారు. ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌లో ధాన్యం సేకరణ, ధాన్యం కొనుగోలు విషయంలో ప్రభుత్వం పకడ్బందీ చర్యలు తీసుకుందని తెలిపారు. ఈ సందర్భంగా తూర్పు గోదావరి జిల్లాలో చేపడుతున్న కార్యాచరణ ప్రణాళికపై కలెక్టర్ కె.మాధవీలత, జాయింట్ కలెక్టర్ సిహెచ్. శ్రీధర్ వివరించారు. ఈ సమావేశంలో ఆర్‌డిఒ ఎ.చైత్ర వర్షిణి, డిఎస్ఒ పి.ప్రసాద రావు, డిఎం (సిఎస్) ఆర్.తనూజా, జిల్లా వ్యవసాయ అధికారి ఎస్.మాధవ రావు, సహాయ మేనేజర్ త్రినాథ్ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో పాల్గొన్న కమిషనర్, కలెక్టర్, జెసి

పీస్ పోస్టర్ డ్రాయింగ్ పోటీలు

ప్రజాశక్తి - కాకినాడరూరల్

స్థానిక గైగోలుపాడు జడ్‌పి పాఠశాలలో ప్రపంచ శాంతికి పీస్ పోస్టర్ డ్రాయింగ్ పోటీలు 11 నుంచి 13 సంవత్సరాల విద్యార్థిని విద్యార్థులకు లీడ్ విత్ కంపాషన్ అనే థీమ్‌తో లయన్స్ క్లబ్ కాకినాడ సిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. సుమారు 60 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ పోటీలలో విజేతలుగా ఏ.పి. ఎస్.పి.ఇంగ్లీష్ మీడియం పాఠశాల 6వ తరగతి విద్యార్థిని యు.హంసిక ప్రథమ స్థానం సాధించి జిల్లా స్థాయి పోటీకి ఎంపికైంది. విజేత లకు బహుమతులు అందజేశారు. న్యాయ నిర్ణేతలుగా కాళ్ళూరి వంశీమోహన్, వేదుల శ్రీకష్ణఫణీంద్ర వ్యవహరించారు. పోగ్రాం చైర్మన్ రవి శంకర్ పట్నాయక్ మాట్లాడుతూ లీడ్ విత్ ది కంపాషన్ అనే థీమ్ ఉప యోగించి విద్యార్థులు వేసిన పోస్టర్స్ చాలా అద్భుత మైన విగా ఉన్నాయన్నారు. క్లబ్ కార్యదర్శి సుమా పట్నాయక్ మాట్లాడుతూ ఇక్కడ ప్రథమ స్థానం పొందిన వారి పోస్టర్స్ జిల్లా పోటీలకు పంపిస్తా మని, తదుపరి అక్కడ కూడా ఎంపి కయితే మల్టిపుల్ స్థాయి, అక్కడ కూడా ఎంపిక యితే ఇంటర్నే షనల్ స్థాయి పోటీకి అమెరికా పంపుతా రని అక్కడ విజేతలకు గ్రాండ్ మని ప్రైజ్ ఉంటుందన్నారు. జిల్లా మొదటి గవర్నర్ లింగమల్లు కృష్ణమూర్తి, క్లబ్ అధ్యక్షురాలు వి.బాలా త్రిపురా సుందరి, క్లబ్ పీస్ పోస్టర్ కో-చైర్మన్, జిల్లా చైర్మన్ ప్రభుదాస్, ఉపా ధ్యక్షులు, జిల్లా అధ్యక్షులు, కొవ్వూరి మునిరెడ్డి క్లబ్ కార్యదర్శి సుమాపట్నాయక్, పూర్వపు అధ్యక్షులు ఏ.వి. డి.మెంటారావు, జోన్ చైర్మన్ సిహెచ్ మాధవ రావు, జెమ్స్ క్లబ్ కార్యదర్శి నరసింహామూర్తి పాల్గొన్నారు.



విజేతలతో లయన్స్ సభ్యులు, ఉపాధ్యాయులు

అచ్యుతరామయ్య ప్యానెల్ విజయం

ప్రజాశక్తి -రాజమహేంద్రవరం

అక్టోబరు 31వ తేదీన జరిగిన ఇన్నీసుపేట కో ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు ఎన్నికల్లో కోళ్ల అచ్యుతరామయ్య ప్యానెల్ ఘనవిజయం సాధించింది. మంగళవారం జరిగిన ఓట్ల లెక్కింపులో కోళ్ళ అచ్యుతరామయ్య, ప్యానెల్ సభ్యులు ఆదిరెడ్డి శ్రీనివాసరావు, అందనాపల్లి సత్యనారాయణ, కురుమిల్లి శాంతి స్వరూప్, కటారి శ్రీనివాస్ కన్నా, నారపురెడ్డి సన్యాసిరావు, జామి వెంకటరమణమూర్తి, గేడి పోతురాజు, పొడిపిరెడ్డి శివశ్రీనివాసరావు, పంచకట్ల శివప్రసాద్, దాది సత్యనారాయణ, గుత్తుల భాస్కరరావు విజయం సాధించినట్టు ఎన్నికల అధికారి తెలిపారు. ఈ సందర్భంగా కోళ్ల అచ్యుతరామయ్య మాట్లాడుతూ ఈ విజయం ఖాతాదారులు నమ్మకం, గత 20 ఏళ్లుగా ఎటువంటి అవినీతికి తావులేకుండా సేవలందించడమే ఈ విజయానికి కారణమని చెప్పారు. ఉన్నతాధికారుల అనుమతితో క్రొత్తబ్రాంచీల ఏర్పాటుకు ప్రయత్నిస్తానని, తనకు సహకరించిన వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు.



నేరాలు ఘోరాలు

అప్పుల బాధతో రైతు ఆత్మహత్యాయత్నం

ప్రజాశక్తి - సీతానగరం

అప్పుల బాధ తాళలేక కూనవరం గ్రామానికి చెందిన రైతు మంగళవారం పురుగుల మందు తాగాడు. వివరాలు ఇలా ఉన్నాయి. నందూరి నూకరాజు కూనవరం గ్రామంలో పదెకరాల పామాయిల్ తోటను లీజుకు తీసుకుని, పెట్టుబడుల నిమిత్తం రూ.పది లక్షల వరకు అప్పుల పాలవడంతో మనస్తాపం చెందాడు. ఉదయం 9 గంటలకు గడ్డి మందు తాగి ఆత్మహత్యాప్రయత్నం చేసుకున్నాడు. గమనించిన కుటుంబ సభ్యులు, బంధువులు వైద్యం నిమిత్తం రాజమహేంద్రవరం ప్రభుత్వాసుపత్రికి తరలించి, వైద్యం అందిస్తున్నారు. నూకరాజు పరిస్థితి విషయంగా ఉంది. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శుభ శేఖర్ తెలిపారు.

మద్యం, సారా కేసుల్లో 43 మంది అరెస్ట్

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

నాలుగు రోజులుగా ఎస్‌పి రవీంద్రనాథ్ బాబు ఆదేశాల మేరకు, ఎస్ఇబి అడిషనల్ ఎస్‌పి పి.శ్రీనివాస్, ఎస్ఇబి అసిస్టెంట్ కమిషనర్ ఎం.జయరాజు పర్యవేక్షణలో మద్యం అక్రమ అమ్మకాలు, సారా తయారీ, అమ్మకందార్లపై దాడులు నిర్వహించి, 43 మందిని అరెస్టు చేశామని ఎస్ఇబి ఎస్‌పి తెలిపారు. కాకినాడ సౌత్, నార్త్, పిఠాపురం, తాళ్లరేవు, ప్రత్తిపాడు, పెద్దాపురం, తుని పరిధిలో జరిపిన దాడుల్లో 64 కేసులు చేశామని తెలిపారు. 266 లీటర్ల సారా, 3650 లీటర్ల బెల్లపు ఊటను, నాన్ పెయిడ్ లిక్కర్ బాటిల్స్ 540 స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. కాకినాడ జిల్లాలో వివిధ స్టేషన్లో పరిధిలో పరారీలో ఉన్న వివిధ కేసుల్లోని నేరస్తుల కోసం గాలింపు చర్యలు చేపట్టినట్లు తెలిపారు.

మహారాజశ్రీ కాకినాడ ప్రిన్సిపలు సీనియర్ సివిల్ జడ్జివారి కోర్టులో
Succession O.P. 17/2022

Between:
చుండ్రు సుబ్బలక్ష్మి ...పిటీషనర్
మరియు
నిల్ ...రెస్పాండెంట్

M/s. రిలయన్సు ఇండస్ట్రీస్ వారి నుంచి పిటీషనరుకు గల 318 బోనసు షేర్సుకు (పిటీషను షెడ్యూలు చూపిన ప్రకారం) Duplicate Certificates పొందు నిమిత్తం సక్సెషను సర్టిఫికెట్టు ఇప్పించమని దాఖలు చేసిన పై నెంబరు పిటీషను వాయిదా **ది. 22-11-2022** కాబట్టి ఎవరికైన ఏవిధమైన అభ్యంతరములు ఉన్న యెడల పై కోర్టువారి ఎదుట **ఉదయం గం. 10-30 ని॥లకు** హాజరయ్యి తెలుపుకోవలెను.

వాయిదా : 22-11-2022

మల్లంపల్లి సర్వేశ్వరరావు, B.Com, B.L.
మెర్ల సూర్యనారాయణ, B.Com, B.L.
అడ్వకేట్స్
గాంధీనగర్, కాకినాడ.
కాకినాడ. ది.08-11-2022 సెల్: 98482 65645

మహారాజశ్రీ, ఏలూరు 1వ అదనపు జూనియర్ సివిల్ జడ్జ్ కోర్టు
E.P. NO. 68/2021
IN
AACF 252/2015

Between:-
కపిల్ చిట్స్ (కోస్తా) ప్రై. లిమిటెడ్, ఏలూరు బ్రాంచ్ .... DHRలు
వెల్పుల నాగబాబు మరియు ఇతరులు ....JDRలు

JDR-2
కువ్వారపు రవికుమార్ S/o. ఆల్‌ఫ్రెడ్ యస్.సి. రైల్వే, రాజమండ్రిASPTMN PF No.09276002 రాజమండ్రి పై గ్రంథంలో, పై పేర్కొన్న 2వ JDR కోర్టు వారి నోటీసు తీసుకొనుటలో జాప్యం చేస్తున్నందున, శ్రీ కోర్టువారి ఆదేశానుసారం ఈ ప్రకటన జారి చేయడమైనది.

పై పేర్కొన్న 2వ JDR పై కోర్టు వారి ఎదాట ది. 21.11.2022 తేదిన ఉదయం 10 గంటలకు వ్యక్తిగతంగా గాని లేదా ప్లీడరు ద్వారాగాని హాజరై పై గ్రంథంలో తగురీతిలో సంజాయిషి యిచ్చుకోవలెను. లేని ఎడల శ్రీ కోర్టువారు మీ పరోక్షింలో తగురితిలో విచారనాగా వింతురని ఇందుములంగా తెలియచేయడమైనది.

(బై కోర్టు ఆర్డర్ ఉత్తర్వులతో)

ఏలూరు 1-11-2022

ఎన్.వి. సత్యనారాయణ
ఏలూరు వాది తరపు న్యాయవాది
సెల్ 9440376655

IN THE COURT OF THE PRINCIPAL JUNIOR CIVIL JUDGE : KADAPA.
I.A.NO: 91 /2022
O.S.NO: 374 /2022

Palle Sesha Reddy S/o Late Narasa Reddy, aged about 74 years,Hindu, Cultivation, resident of D. No.2/139, Kotha Madhavaram,Vontimitta Mandal, Kadapa District.
...Petitioner/Plaintiff.

Vs.

Pannela Masthanaiah S/o Venkatesh, Business, aged about 47 years, Hindu, Business, R/o D.No. 1/211-8A2, Sri Lakshmi Nagar, Chinna Chowk, Kadapa City& District, now C/oSri. B.Raju Kumar, Bharathinilayam, D.No.45-10-53/1, Danavaipeta,Rajamandry, East Godavari District.
...Respondent/Defendant

ATTACHMENT BEFORE JUDGEMENT

Whereas the above named Petitioner made an application for Attachment before judgement of the petition schedule property. And you are hereby required toappear in this Court in person or by Counsel duly instructed on the 14th day of December, 2022 at 10.30 A.M in the forenoon to show cause against the application,failing the said application will be heard and decided exparte.

//By Order of the Court//
G.RAMALINGA REDDY,
Advocate for Petitioner

IN THE COURT OF THE PRINCIPAL JUNIOR CIVIL JUDGE KADAPA.
O.S.NO: 374 /2022

Palle Sesha Reddy S/o Late Narasa Reddy, aged about 74 years, Hindu, Cultivation, resident of D. No.2/139, Kotha Madhavaram,Vontimitta Mandal, Kadapa District.
...Plaintiff.

Vs.

Pannela Masthanaiah S/o Venkatesh, Business, aged about47 years, Hindu, Business, R/o D.No. 1/211-8A2, Sri LakshmiNagar, Chinna Chowk, Kadapa City& District, now C/o Sri. B.Raju Kumar, Bharathinilayam,D.No.45-10-53/1, Dana vaipeta, Rajamandry, East Godavari District.
...Defendant

WHEREAS the Plaintiff has instituted a suit against you FOR RECOVERY OF THE SUIT AMOUNT, you are hereby summoned to appear in the Court in person orby Advocate duly instructed and able to answer all material questions relating to the suit or who shall be accompanied by some other person able to answer all such questions on the 14th day of December, 2022 at 10.30 A.M. in the forenoon answer the claim and you are directed to produce on that day all the documents upon which you intend to rely in support of defense.
TAKE notice that, in defaults of your appearance on the day mentioned above the suit will be heard and determined in your absence.

//By Order of the Court//
G.RAMALINGA REDDY,
Advocate for Plaintiff.

IN THE COURT OF THE ADDL. JUNIOR CIVIL JUDGE : PEDDAPURAM
I.A. 162/2022; O.S. 168/2022

Between:
THOTA RAMARAO, S/o. Veera Narasayya, D.No. 5-84, Thotavari Veedhi, Jaggampeta.
...Petitioner / Plaintiff
and
1) **PEDIREDDY BUTCHIRAJU,** S/o. (Late) Burchaiah, D.No. 5-104, Pedireddy Vari Street, Jaggampeta, Jaggampeta Mandal, E.G. District.
2) **PEDIREDDY RAMESH,** S/o. Butchiraju, D.No. 5-104, Pedireddy Vari Street, Jaggampeta, Jaggampeta Mandal, E.G. District.
3) **PEDIREDDY NAGA VARALAKSHMI,** W/o. Butchiraju, D.No. 5-104, Pedireddy Vari Street, Jaggampeta, Jaggampeta Mandal, E.G. District.
4) **PANTHULA RAMAKRISHNA,** S/o. Samudram, Neeladriraopeta, Gandepalli Mandal.
5) **GUDALA CHINNI @ SRINU,** S/o. Krishnayya, Near S.C. Peta Ramalayam, Neeladriraopeta, Gandepalli Mandal.
6) **THOTA CHAKRADHAR,** S/o. Ramarao, Thotavari Street, Jaggampeta.
7) **THOTA KESAVA RAMA MURTHY,** S/o. Ramarao, Ramalayam Street, Tamarada. ...Respondents / Defendants

పై నెంబరు దావాలో పిటీషనరు మీపై Injunction దావా దాఖలు చేయగా, సదరు Injunction Petitionలోను, దావాలోను కోర్టువారు ఎన్నిసార్లు మీకు సమన్సు జారీ చేసినప్పటికీ మీరు ఉద్దేశ్యపూర్వకముగా తీసుకొనియుండలేదు. కావున కోర్టువారు మీ హాజరు నిమిత్తం **ది. 14-11-2022వ** తేదీనాటికి వాయిదా వేసియున్నారు. ఆ రోజున **ఉదయం గం. 10-30 ని॥లకు** మీరు స్వయంముగా కానీ, ప్లీడరు గారి ద్వారా కానీ హాజరయ్యి మీకు ఆక్షేపణలు ఉన్న యెడల తెలుపుకొనవచ్చును. లేని ఎడల దావా మీ పరోక్షమున తీర్మానించెదరు.

N.V.S.మూర్తి (బాలు)
అడ్వకేట్, రామారావుపేట,
పెద్దాపురం. తేది:08-11-2022 పెద్దాపురం. సెల్: 9394711830

NOTICE
IN THE COURT OF THE PRINCIPAL SENIOR CIVIL JUDGE : KAKINADA
E.P. 83/2022; O.S. 696/2013

Between:
DUNE BHAGYALAKSHMI ...DHr
and
KARRI SRINIVASA RAO AND ANOTHER ...JDRs
To,
1) **Karri Srinivasa Rao,** S/o. Raghavayya 51 Years, H.C.230, D.No. C/311, 'D' Company, 3rd APSP Quarters, Ramanayyapeta, Kakinada - 5 (1st JDr)
2) **Karri Uma Maheswari,** W/o. Srinivasa Rao 50 Years, Housewife, H.C.NO. C/311, 3rd APSP Quarters, Ramanayyapeta, Kakinada - 5 (2nd JDr)

పై నెంబరు Execution Petitionలో JDrs అయిన మీకు కోర్టు ద్వారా నోటీసులు పంపగా పైన పేర్కొన్న చిరునామాలో మీరు నివసించనందున కోర్టుద్వారా పంపించిన నోటీసులు మీకు అందియుండలేదు. శ్రీకోర్టువారి ఉత్తర్వులు ప్రకారం ఈ పేపరు ప్రకటన ద్వారా నోటీసు మీకు (JDrs)కు జారీచేయడమైనది. కావున JDrs అయిన మీరు **ది. 17-11-2022 సంవత్సరం తేదీన ఉదయం గం. 10-30 ని॥లకు** పై కోర్టువారి ఎదుట హాజరై మీకు ఏమైనా ఆక్షేపణలు ఉన్న యెడల స్వయంగా గానీ, ప్లీడరు గారి ద్వారా గాని తెలియజేసుకోవలెను. లేని యెడల మీ పరోక్షమందు తీర్మానించబడునని యిందుమూలముగా ఈ నోటీసు ద్వారా తెలియజేయడమైనది.

నూతలపాటి రాజశేఖర్, BA., B.L.
DHr తరపు అడ్వకేట్
కాకినాడ. ది.8-11-2022 కాకినాడ.